# తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ( NRIs )

# ఓటర్లకు ప్రవాస భారతీయుల విన్నపం

## పత్రికా ప్రకటన

**మే**ము మొదట తెలంగాణ పౌరులం, ఆ తర్వాతే ప్రవాస భారతీయులం. ఈనాటి కరీంనగర్ ఉప ఎన్నికను 50 ఏళ్లుగా సాగుతున్న నిరంతర పోరాట ప్రక్రియలో భాగంగానే మేము భావిస్తున్నాం.

ఈ ఉప ఎన్నిక నియోజకవర్గ సమస్యల గురించిగాని, ఏ ఒక్కరి సమస్యల గురించోగాని జరగటం లేదు. 50 సంవత్సరాలుగా నలుగుతున్న న్యాయమైన, ప్రజాస్వామ్యయుతమైన సమస్య గురించి తమ తీర్పు ఇవ్వటానికి కరీంనగర్ నియోజకవ ఓటర్లకు ఇదొక చక్కని అవకాశం. ఈ గురుతరమైన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని మేము కరీంనగర్ నియోజకవర్గ ఓటర్లందరికి మనవి చేస్తున్నాము. ఢిల్లీ పెద్దలందరికి మన గాఢమైన ఆకాంక్ష గురించి తెలియజేస్తూ మనకు సత్వరంగా తెలంగాణ రాష్ట్రం కావాలనే సందేశం ఈ ఎన్నిక ద్వారా పంపుదాం. ఇంకా వేచి చూడటానికి తెలంగాణ పౌరులు సిద్ధంగా లేరని వారికి తెలియజేద్దాం.

గత ఎన్నికల్లో తెలంగాణ పౌరులంతా తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే వాణిని బలంగా వినిపించారు. తమ రాష్ట్రంలో తాము నివసించడమే తప్ప మరే కోరికా తమకు లేదని ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు ద్వారా తెలియజేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో తెలంగాణవాదాన్ని ఓ ప్రహసనంగా మార్చారు ఆంధ్రవాసులు. ఆంధ్ర వాసుల్లో తెలంగాణ విషయంలో ఏకాభిప్రాయ సాధన సాధ్యమయే పనికాదు. రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆర్థికపరంగా తెలంగాణ వాసులను దోచుకోవడానికి అసెంబ్లీలో మెజారిటీ వున్న ఆంధ్రవాసులకు లభించిన అవకాశాన్ని వొదులు కోవడానికి వారు సిద్ధంగా లేరు. ఈ దోపిడీ చేయడానికి ఉన్న అవకాశాలను వారు స్వచ్ఛందంగా వొదులుకోలేరు. ఆంధ్ర ప్రాంతవాసుల్లో ఉన్న ఏకాభిప్రాయం ఏమిటంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వ్యతిరేకించి, అవహేళన చేయటమే. స్వయంపాలనకు అభివృద్ధి ప్రత్యామ్నాయం కాజాలదు.

కాకపోతే విడిపోతాము మొర్రో అంటున్న తెలంగాణ ప్రజల కోరికను తిరస్కరించటానికి, వ్యతిరేకించటానికి గల కారణాలేమిటి ?

దేశంలో ఇప్పటికే మన తెలంగాణకన్న అతి తక్కువ జనాభా ( కొన్ని రాష్ట్రాల్లో సగంకన్న తక్కువ జనాభా ) ఉన్న రాష్ట్రాలు 18 ఉన్నాయి.

కరీంనగర్ ప్రజలు అధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర వాదనకు మద్దతుగా ఓటు వేసి ఇక ఆంధ్ర పెత్తనాన్ని ఏమాత్రం సహించబోమనే విషయాన్ని తేటతెల్లం చెయ్యాలి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని, ఉపేక్షను ఏమాత్రం సహించబోమని తెలియజెప్పాలి. ప్రవాస భారతీయులమంతా తెలంగాణ అభివృద్ధిలో జరుగుతున్న పక్షపాతాన్ని, నిర్లక్ష్యాన్ని ప్రజలందరికి చాటి చెప్పాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాం.

మనకు ప్రకృతి సిద్ధంగా వున్న వనరులు, సాంస్కృతిక నేపథ్యం, ఆంధ్రప్రదేశ్‌లో భాగం కాకముందే అభివృద్ధి చెందిన రాజధాని నగరం వున్నాయి. ఇవాళ మన రాజధాని నగరంలో మనదనేది ఏమీ లేకుండా పోతోంది. మన రాజకీయ నాయకులు ఆంధ్ర ప్రాంతం వారికి తొత్తులుగా మారారు.

1969లో ఉవ్వెత్తున ఎగసిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369కి పైగా మన సోదరులు ప్రాణ త్యాగం చేశారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత మంది ప్రాణ త్యాగం చేసిన ఉద్యమం మరొకటిలేదు. అయినా తెలంగాణ ఏర్పడలేదు. 1971లో పార్లమెంటుకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితికి 14 సీట్లకు గాను 10 సీట్లు కట్టబెట్టి తమ మనోగతాన్ని వెల్లడించారు. వారందరు కట్టగట్టుకుని కాంగ్రెస్‌లోకి దూకి తెలంగాణ ప్రజలకు, తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేశారు.

***ఈ క్రింది ఉదాహరణలను గమనించండి :***

- క్రిష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు 75% వాటా రావాల్సి వుంది. కాని ప్రస్తుతం వస్తున్నది 25% కంటే తక్కువే. ఈ అన్యాయానికి తోడు 300 టి.ఎం.సి.ల జలాలను దోచుకుని ఆంధ్రాకు కట్టబెట్టేందుకు పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇది సరాసరి తెలంగాణకు తలపెడుతున్న విద్రోహమే తప్ప మరొకటి కాదు.
- 294 సీట్లున్న అసెంబ్లీలో మన శాసనసభ్యులు 107గురే కనక, మెజారిటీ ఆంధ్ర ప్రాంతపు శాసనసభ్యులదే కనక, మనకు ఏ విషయం మీదైనా నిర్ణయాధికారం లేదు. అందుకనే ఎన్నో విన్నపాల అనంతరం, ఎన్నో వాగ్దానాల అనంతరం కూడా 610 జీవో అమలుకు నోచుకోవటం లేదు.
- తెలంగాణ జనాభా అవసరాలకు అనుగుణంగా మనకు విద్యాలయాలు లేవు. యూనివర్సిటీలుగాని, కాలేజీలు గాని, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు గాని ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే 30%కు మించి లేవు. ఒక్క గుంటూరు జిల్లాలో పాఠశాలలకు ఇస్తున్న ఎయిడ్ మన తెలంగాణ జిల్లాలన్నింటికి కలిపి ఇస్తున్న దానికంటే ఎక్కువ.
- రామగుండం, ఎన్.టి.పి.సి.లో ఉత్పత్తి చేస్తున్న విద్యుచ్ఛక్తిలో దాదాపు 29% మాత్రమే తెలంగాణకు వినియోగిస్తున్నారు. సింహాచలం పవర్‌ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తున్న విద్యుచ్ఛక్తిని మాత్రం ఆంధ్ర ప్రాంతవాసులు 100% వినియోగించుకుంటున్నారు.
- తెలంగాణ బొగ్గు, ఇతర ఖనిజాలు అన్నీ ఆంధ్ర ప్రాంతపు పరిశ్రమలు వినియోగించుకుంటున్నాయి. తెలంగాణలోని లాభదాయకపు పరిశ్రమలెన్నింటినో ఆంధ్రా వలస పాలకులు మూసేశారు.

అందుకని ఏకాభిప్రాయ సాధన అని మోసగిస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధిచెప్పవలసిన అవసరం ఉంది.

***మిమ్మల్నెవరైనా ఓటు వెయ్యమని అభ్యర్థిస్తే ఈ క్రింది ప్రశ్నలు అడగండి.***

- 1985లో ప్రవేశపెట్టిన 610 జీవో ఇంతకాలంగా ఎందుకు అమలు కావడం లేదు ?
- క్రిష్ణా గోదావరి జలాల్లో మన వాటా ఎంత ? ఆంధ్ర ప్రాంతం వాటా ఎంత ?
- హైదరాబాద్ నగరం చుట్టూ వున్న భూములను కొంటున్న వాళ్లెవరు ?
- ఆంధ్ర ప్రాంతం వారికి హైదరాబాద్‌లో ఎంత భూమిని కేటాయించారు ?

- D మన చెరుకు రైతులకు, పత్తి రైతులకు ప్రభుత్వం ఎందుకు మద్దతివ్వడంలేదు. దాని ఫలితంగా రైతుల ఆత్మహత్యలు జరుగుతుంటే ప్రభుత్వం చూసస్తూ ఎందుకూరుకుంటున్నది ?
- D మన బీడీ కార్మికులకు చేతినిండా పనెందుకు లేదు ?
- D ఆయా పార్టీలవారికెవరికైనా రాబోయే 10 సంవత్సరాల్లో తెలంగాణ నుండి ముఖ్యమంత్రి కాగలుతామనే ఆశ గాని, సత్తాగాని వున్నాయా ?
- D అసెంబ్లీలో ఆంధ్ర ప్రాంతం వారి మెజారిటీ వున్నంతకాలం తెలంగాణ ఎంఎల్ఏలు తెలంగాణ కోసం ఏమైనా చెయ్యగలుగుతారా ? లేక బృహన్నలలుగానే నిలిచిపోతారా?

తెలంగాణ అవతరణతో మన ప్రాంతపు ప్రజలకు ఉద్యోగావకాశాలు, అభివృద్ధి జరిగి శాంతియుత వాతావరణం నెలకొంటుందని ప్రవాస భారతీయులమంతా ప్రగాఢంగా విశ్వసిస్తున్నాము... ప్రస్తుత పంథా ఇలాగే కొనసాగితే రాబోయే అయిదేళ్లలో తెలంగాణ నామరూపాలు లేకుండా పోతుంది. హైదరాబాద్ చుట్టుపక్కల మనవి అని చెప్పుకునేందుకు మనకేం మిగలదు. పాలిపగతో మన ప్రాంతం వారిని ఆంధ్ర పాలకులు బానిసత్వంలోకి నెట్టేస్తున్నారు. ఇప్పటికే హైద్రాబాద్ మాదేనంటున్నారు. మన తండ్రులు తాతల చెమటతో రక్తంతో నిర్మించుకున్న నగరం మాదేనని చెప్పుకుంటున్న వారి చిత్తశుద్ధిని శంకించాల్సిందే. ఇప్పటికే ప్రధాన రహదారుల ప్రక్క భూములన్నీ చేజిక్కించుకున్నారు. కొన్నాళ్లాగితే, భూమి, నీళ్లు, అడవులు అన్నీ వాళ్ల పరమవుతాయి.

మన మధ్య ఏవైనా విబేధాలుంటే మర్చిపోయి ఆంధ్రపాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమయింది. తెలంగాణ కావాలనే అభిప్రాయం విస్పష్టంగా వెలిబుచ్చండి. ఒక్క ఓటు వారికి వేసినా అది తప్పుడు సంకేతాలు పంపుతుంది. మన విజయం కాదు తెలంగాణ వ్యతిరేకుల ఓటమే మనకు కావలసింది. !

*ఏకాభిప్రాయ సాధన అంటూ మన మనసులతో చెలగాటాలాడటమే వారు ప్రస్తుతం ఆడుతున్న నాటకం.*

*కరీంనగర్ ఎన్నికలో గెలుపు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభానికి సూచిక.*

*తెలంగాణ వ్యతిరేకుల గెలుపు జరిగితే మన దేశంలో మాత్రమేకాక వివిధ దేశాల్లో నివసిస్తున్న మన సోదరీ సోదరుల ఆశలకు సమాధి కట్టడమేనని ప్రవాస భారతీయులందరం మీకు మనవి చేస్తున్నాం.*

**తెలంగాణ స్వతంత్ర రాష్ట్రం కావాలి !**
**తెలంగాణ మన స్వంత రాష్ట్రం కావాలి !**

**తెలంగాణ అమరవీరులకు ఆత్మశాంతి కొరకు, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు నడుం కట్టి పోరాటం ప్రారంభించాలని మిమ్మల్ని మనసారా కోరుతున్నాం !**

**జై తెలంగాణ !** **జై జై తెలంగాణ !!**

**Press Release - 22 November 2006**

## Request to Karimnagar Voters From

# TELANGANA DEVELOPMENT FORUM (NRIs)

The Elections in Karimnagar have implications for the future of the entire Telangana people including Non Resident Indians from Telangana. Karimnagar elections are not about issues related to constituency or individuals. Karimnagar people have a unique opportunity to decide the fate of long standing legitimate and democratic demand for Telangana State. This is a great responsibility and they should rise to the occasion. They have clear choice to send a powerful message to Delhi that Telangana people firmly want Telangana state. They are no longer prepared to wait for it indefinitely. Karimnagar people on behalf of entire Telangana are saying . . . " Telangana state NOW ".

In the last elections, Telangana people have clearly sent a powerful message that they want to live in a separate state. Nothing less will meet their aspirations. But in the name of building consensus, the process of establishing a separate state has been reduced to a farce and joke. You can not build consensus with the Andhra lobby to agree for the Telangana state. The fact that they want separate Telangana is that they want to get rid of political, cultural and economic & ruthless domination of Andhra politicians using the majority in Assembly as the root cause. It is impossible to build consensus with them. They will not give up their domination voluntarily. There is one thing common with all Andhra Politicians in all parties to oppose, confuse, demoralize Telangana people to see that they will never lose their domination. Therefore, in spite of some of them winning elections with Telangana sentiment and votes, they are doing all they can to undermine the process of Telangana state formation.

Therefore, Karimnagar people in large numbers have to vote to send one clear message that they will not anymore tolerate the political parties which are being manipulated by Andhra domination to stop, delay the process of Telangana formation. Telangana NRI's are deeply concerned about the deliberate neglect of the region. Telangana with all its natural resources, human capabilities, with great cultural background, well developed capital city before it became part of Andhra Pradesh has been reduced to nothing. Its political leadership has been made as brokers. In spite of several movements, sacrifices by Telangana people Andhra domination is still continuing. We would like to state the following examples:

1. Telangana has to get a legitimate share of about 75% of the Godavari and Krishna waters assigned to Andhra Pradesh. But Telangana is getting less than 25% of the water from these rivers. To add insult to injury, Polavaram project with over 300 TMC capacity is planned to benefit Andhra. There is a clear plan to rob Krishna water for Rayalaseema and divert Godavari water to Andhra area.
2. Telangana people or their elected representatives do not have the decision making power in the government with only 107 out of 294 seats in the Assembly. The GO 610 related to Telangana jobs never got implemented inspite of many promises.
3. Telangana did not get the proportionate number of the government schools, junior colleges, degree and professional colleges as well as universities. The grant-in-aid given to the schools in Guntur district alone exceeds the total grant given to all the districts of Telangana.

4. Only 29% of the electricity generated in NTPC, Ramagundam is used in Telangana, where as 100% of the electricity generated at Simhachalam Power Plant is used in Andhra districts.

5. Telangana's coal and minerals are diverted to various industries in the Andhra region. After taking over Telangana, Andhra leaders have systematically closed down many profitable industries in the Telangana region.

Karimnagar people have to exercise their choice to send two clear messages

a) They will punish political parties which are opposing Telangana state and those who are deceiving them in the name of building consensus

b) By sending a clear signal that they want a separate state now and they are not prepared to wait any longer. They want that by democratic means.

If some one is coming to seek your vote ask the following questions:

1. Why GO 610 was not implemented for so long?
2. What happened to our share of water?
3. Who is buying all our lands around the cities?
4. How much land has been allocated to Andhra people in Hyderabad?
5. Why our Sugarcane farmers are not getting support?
6. Why our beedi workers are without work now?
7. Why no one from their Party can ever dream of becoming CM in the next ten years?

Telangana NRI’s firmly come to the conclusion that a separate state will provide immense opportunities for progress and peace. Telugu language will also benefit by two states speaking the language. There is clearly a win-win situation for all people of Telangana and Andhra to prosper instead of few people getting benefit by manipulating state power. If present situation continues, within next five years entire Telangana will be finished as identity. With vengeance, they pushed the region and its people, political leaders into slavery. Already they are claiming over Hyderabad, a city built on sweat and blood of our fathers and fore-fathers. Now already most lands all along the main roads are purchased by them. There will be nothing – land, water, forests all will be gone!

Telangana NRI’s are appealing to the people of Karimnagar to sink their differences and vote clearly so that every party which is playing games with Telangana people can get a lesson. Their vote should be clearly in favor of Separate state. A single vote which weakens the Telangana sentiment is going to send a wrong signal. It is not victory, but defeat of the opposing forces of Telangana is important. It is not about winning of some party or individual, it is about punishing Anti-Telangana forces and those who are playing games in the name of building consensus. The Karimnagar election is decisive, it will start the process of Telangana formation. Karimnagar people are having this unique opportunity to exercise their vote paving way for separate state. Victory to anti-Telangana forces means wasting good opportunity and dashing the hopes of 3 1/2 crores of Telangana people not only living in Country but in many parts of the world. That is the reason, NRI’s have come in big way to be part of that history. Karimnagar people are going to make history which has implications nationwide.

**Jai Telangana !** **Jai Jai Telangana !!**